www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 12 జులై 2023



నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

మదనపల్లె అర్బన్: గాజుల శ్రీకాంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి 16 వరకు పట్టణంలోని స్టేడియంలో క్రికెట్ లీగల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో 13 జట్లు పోటీలో ఉంటాయని తెలిపారు. ఉచితంగా భోజన వసతి కల్పించామని, టోర్నమెంట్ చూడటానికి విచ్చేసిన వారికి బహుమతులు అందిస్తునట్లు తెలిపారు. తమ పౌండేషన్ ద్వారా మదనపల్లెలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉచిత క్రికెట్ టోర్నమెంట్లు, సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో విద్య, వైద్యం సేవలను అందిచనున్నట్లు తెలిపారు. సమావేశంలో సాయి శేఖర్రెడ్డి, లోకేష్, నరేష్, భరత్, మమకర్, రామకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : టిడిపి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోని సాధ్యమని మాజీ శాసనమండలి చైర్మన్ షరీఫ్, టిడిపి జతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్ర, రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. సంబేపల్లె మండలంలోని దేవపట్లలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంలోని రవి హాల్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి చెన్నముక్కపల్లెలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో ఎన్నికల టిడిపి అధికారం రావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యేలు రమేష్ కుమార్‌రెడ్డి, షాజహాన్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ టిటిడి బోర్డు మెంబర్ సుగవాసి ప్రసాద్ బాబు, టిడిపి నియోజకవర్గ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, చంగల్ రాయుడు ప్రసంగించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, మాజీ జడ్‌పిటిసి నర్సారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి, కాలాడి ప్రభాకర్‌రెడ్డి, మన్నెర రామాంజనేయులు, బడిశెట్టిరవి, ఆంజనేయులురెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం : 'గడికోట'

ప్రజాశక్తి- సంబేపల్లె(రాయచోటి)

పేదల సంక్షేమాభివృద్ధిలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త ఆడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సంబేపల్లె మండలంలోని దేవపట్లగ్రామం అంబేద్కర్ కాలనీ, నాగిరెడ్డిగారిపల్లె సచివాలయ పరిధిలోని రెడ్డివారిపల్లె గ్రామ పంచాయతీలో మంగళవారం డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీలక్ష్మి, మాజీ జడ్‌పిటిసి ఉపేంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట రమణారెడ్డి, ఆవుల మల్లికార్జున రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణారెడ్డిలతో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో జగన్ ఇచ్చిన హామీలను తొంభై తొమ్మిది శాతానికిపైగా అమలుచేయడంతో ప్రతి ఇంటా సంక్షేమ బావుటా ఎగురుతోందని పేర్కొన్నారు. సంక్షేమాభివృద్ధిలో సిఎం జగన్ సరికొత్త అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మహేశ్వరిబాయి, ఎంపిడిఓ నరసింహులు, వైస్‌ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, వివి ప్రతాప్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి నాగారంజాన్‌వలీ, సర్పంచులు ఉష యువరాజు నాయుడు, అంచల రామచంద్ర, రఘునాథరెడ్డి,


విద్యార్థితో మాట్లాడుతున్న గడికోట శ్రీకాంత్‌రెడ్డి

దండు నాగభూషన్‌రెడ్డి, వెంకట రమణనాయక్, ఎంపిటిసిలు భద్రయ్య, శ్రీధర్ రెడ్డి, కాకులపల్లె రమణా రెడ్డి, నాయకులు తిక్కం ఆనందరెడ్డి, చికెన్ మహబూబ్‌బాష, సైపుల్లా, పీరయ్య, పాల నారాయణ నాయుడు,, వాయల్పాటి ఆనంద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలి

- రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడీల హక్కు
- న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి
- ఆయాలకు ఉద్యోగోన్నతి కల్పించాలి
- యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.శ్రీనివాసులు
- ముగిసిన అంగన్‌వాడీల 36 గంటల నిరసన


కలెక్టరేట్ గిరీషకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో నిధులు పెంచాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.శ్రీనివాసులు, సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన 36 గంటల నిరసన ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు, న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చుట్టూ తిరిగి తిరిగి ఫలితం లేకపోవడంతో 36 గంటల నిరసన చేపట్టారని పేర్కొన్నారు. సెంటర్లకు రానివారి ఫొటోలు తీసి పెట్టండి అంటూ అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారని, ఏమి చేస్తారో తాము చూస్తామని హెచ్చరించారు.


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

వివిధ కార్మిక సంఘాల మద్దతులో ఆందోళనలు మరింత ఉధృతం చేయకతప్పదని గుజరాత్‌లో అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని హైకోర్టులో కేసువేశారన్నారు. గ్రాట్యుటీ అమలు చేయమంటే ఇవ్వమని అనడం అంగన్‌వాడీల హక్కులను కాలరాయడమేనని పేర్కొన్నారు. రిటైర్డ్ అయిన తరువాత పెన్షన్ ఇవ్వాల్సిందేనని చెప్పారు. ఇచ్చే రూ.10 వేల వేతనానికే స్వర్గం అంటే ఎంఎల్‌ఎలు, మంత్రులకు ఇస్తున్న లక్షల జీతాలను ఏమనాలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చాతుర్వర్ణ వ్యవస్థ తీసుకురావడంలో భాగంగారు నూతన విద్యావిధానం తీసుకొస్తున్నారని చెప్పారు. పిల్లలు లేరని సాకుతో భవిష్యత్‌లో అంగన్వాడీ వ్యవస్థ నిర్వీర్యం చేయనున్నారని వాటి కయ్యే ఖర్చు అంతా కార్పొరేట్లకు ఇవ్వనున్నారని వాపోయారు. మరిన్ని నిధుల్ని ఐసిడిఎస్‌కు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్లు, బదిలీలు, జీతాలు, బిల్లులు ఏ ఒక్కటి సకాలంలో జరగలేదన్నారు. ఉద్యోగోన్నతిలో రాజకీయ జోక్యం నివారించాలని, పెండింగ్ జీతాలివ్వాలని, మదనపల్లె, కోడూరు, రాయచోటి వర్కర్లు ఆవేదన వెళ్లిబుచ్చారు. యాప్‌ల పనిభారం తగ్గించాలని, కనీసవేతనం రూ. 26 వేలివ్వాలని, రిటైర్మెంట్‌కు వయోపరిమితి 62 సంవత్సరాల వరకు పెంచాలన్నారు. సెంటర్లలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు విడుదల చేయాలని యానియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీలక్ష్మి, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. అర్హులైన ఆయాలకు ఉద్యోగోన్నతి కల్పించాల్సిందేనని పేర్కొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ గిరీషకు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బంగారుపాప, నాగమణి, మధురవాణి, గౌరి, విజయ, ఈశ్వరమ్మ, రమాదేవి, సుజాత, గంగఖాజాబి, సుఖుమారి, ఓబులమ్మ, రమణమ్మ, పద్మజ, కరుణ, అంగన్వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఇఇ చంద్రశేఖర్‌రెడ్డి

విద్యుత్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రత్యేక అదాలత్‌ను విద్యుత్ వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14న రాయచోటి విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణంలో విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని ఉదయం 11-30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాయచోటి విద్యుత్ శాఖ పరిధిలోని సంబేపల్లె, చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, వీరబల్లె, టి.సుండుపల్లె, రాయచోటి ప్రాంతాలకు చెందిన విద్యుత్ వినియోగ దారులు పాల్గొనవచ్చుని చెప్పారు. చైర్మన్ రామమోహన్ రావు, టెక్నికల్ ప్రెసిడెంట్‌అంజన్ కుమార్, గౌరవ సభ్యులుగా జి.ఈశ్వరమ్మలు పాల్గొంటారని వివరించారు. విద్యుత్ వినియోగంలో తమ సమస్యలు ఏవైనా ఉంటే కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యలపై కొన్ని అక్కడిక్కడే, మరికొన్ని ఆయాశాఖ అధికారుల ద్వారా పరిష్కరిస్తామని తెలియచేశారు. విద్యుత్ శాఖ ఎడిలు, ఎఇలు, లైన్‌మెన్లతో సమావేశం నిర్వహించి పేరుకపోయిన పాత బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాన్నారు. శాఖ ఎడిలు, ఎఇలు, లైన్‌మెటన్లు పాల్గొన్నారు.

22న ప్రత్యేక లోక్ అదాలత్ : జడ్జి అన్నపూర్ణ

రాయచోటి: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జిల్లా వ్యప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.అన్నపూర్ణ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్‌ఎస్‌ఎ సెక్రటరీ ఎస్.కవిత తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో మోటార్ వాహనాల ప్రమాదాలు, భూ సేకరణకు సంబంధించిన కేసులను రాజీ చేసుకోవచ్చు అని తెలిపారు. మరింత సమాచారం కోసం 08562 258622, 244622 నంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు.


పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

వాల్మీకిపురం: జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై వాలంటీర్లు భగ్గుమన్నారు. మంగళవారం పట్టణంలో వాలంటీర్లు పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం స్థానిక గాంధీ బస్టాండ్ వద్ద నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ తాము అందిస్తున్న నిస్వార్థసేవలు కనిపించడం లేదా అంటూ మండిపడ్డారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా అందుబాటులోకి తెచ్చిన వాలంటీర్ వ్యవస్థపై విషం చిమ్మడాన్ని తప్పుబట్టారు. కరోనా వంటి విపత్కర సమయంలో ఇంటింటికి వెళ్లి సేవలందించిన వాలంటీర్లు కనిపించలేదా అంటూ ధ్వజమెత్తారు. మండలంలోని చింతపర్తిలో వాలంటీర్లు పంచాయతీ కార్యాలయం వద్ద నిరసనలు వ్యక్తం చేసి, స్థానిక ఎస్ఐ నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న వాలంటీర్లు

కార్యక్రమాల వివరాలు తెలియజేయాలి

- జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా



ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జిల్లాలో వక్ఫ్ బోర్డు పరిధిలో జరిగే కార్యక్రమాల వివరాలను జిల్లా వక్ఫ్ బోర్డు కమిటీకి సమాచారం ఇవ్వాలని స్టేట్ స్పెషల్ ఆఫీసర్ షీరిన్ బేగంకు జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా సూచించారు. మంగళవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు పరిధిలోని పలు అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్ళినట్లు పేర్కొన్నారు. జిల్లాలో వక్ఫ్ బోర్డు పరిధిలో జరిగే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, శిలా ఫలకాల ఏర్పాటులో వక్ఫ్ బోర్డ్ చైర్మనుతోపాటు సభ్యుల పేర్లు నమోదు చేయాలని కోరుతూ స్టేట్ స్పెషల్ ఆఫీసర్ షీరిన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మసీదులు, దర్గాలు, ఇతర విభాగాల్లో నూతన కమిటీలు నియామకంలోను వక్ఫ్ బోర్డ్ కమిటీ చైర్మన్‌కు, సభ్యులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాలోని వక్ఫ్ బోర్డు, మసీదు రూముల్లో కొంతమందికి అదనంగా షాపులు ఉన్నాయని వాటిని కుదించి నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని కోరామన్నారు. వీటిపై స్థానిక ప్రజాప్రతినిధులు ప్రొటోకాల్ నిబంధనలు పాటించేలా చూడాలని స్టేట్ స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్ళినట్లు వెల్లడించారు.

వేతనాల్లో జాప్యాన్ని నివారించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇటీవల జరిగిన బదిలీలు, ఉద్యోగోన్నతల్లో వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంత్ సమస్యల వల్ల జీతాలు చెల్లించడంలో తీవ్ర జాప్యం ఏర్పడుతోందని, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం డిఇఒ రాఘవరెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ బదిలీలు, ఉద్యోగోన్నతుల వల్ల దాదాపు 50 శాతం మంది ఉపాధ్యాయులు ఈనెల జీతాలు అందుకోలేకపోయారని పేర్కొన్నారు. పిజిటిలుగా వెళ్లిన స్కూల్ అసిస్టెంట్లు రెండు నెలలుగా జీతాల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. డిఇఒ పూల్‌లో ఉన్న ఎల్‌పి లకు కూడా జీతాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఉన్నత పాఠశాలలు గా మారిన పాఠశాలలకు డిడిఒ కోడ్స్ లేని కారణంగా వారికి జీతాలు ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు. తక్కువ మంది విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులను తొలగించిన కారణంగా ఆ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు కూడా జీతాలు చెల్లించే మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. పై సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, నాయకులు కిరణ్ కుమార్, జావిద్, సిద్దయ్య, శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు గంగన్న పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలధిరోహించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని కనకదాస చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కె.పరందామ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముత్తు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు కనకదాస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యూనిఫామ్, బూట్లు, బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు అన్నివిధాలుగా సహాయం అందిస్తుందని వెల్లడించారు. విద్యార్థుల కష్టపడి చదివినపుడే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థుల చిన్నతనం నుంచే మంచి ఆశయం ఏర్పరుచుకొని చదవాలని తెలిపారు. వృత్తి విద్యా కోర్సులపై దృష్టి సారించాలని కోరారు. చైతన్య పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు బాగా విద్యాబుద్ధులు నేర్పుతున్నారని, ఇలాంటి పిల్లలకు చదువు చెప్పించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ట్రస్ట్ సభ్యులు గుడి నాగరాజ మాట్లాడుతూ విద్యార్థుల బాగా కష్టపడి చదువుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. పేద విద్యార్థుల విద్యాభివ ృద్ధికి ఎటువంటి సహాయం కావాలన్నా అందిస్తామని స్పష్టం చేశారు. చైతన్య స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఆనంద్, మేనేజింగ్ డైరెక్టర్ జివిఎస్ బాబులు మాట్లాడుతూ మా విద్యార్థులకు యూనిఫామ్, బూట్లు, బ్యాగులు ఇతర చేసిన కనకదాసు ట్రస్ట్ చైర్మన్ పరందామ గౌడకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రామాంజనేయులు, వినోద్ కుమార్ పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న పరందామ గౌడ్

'బిటి కళాశాలను కాపాడండి'


నిరసన తెలుపుతున్న జనసేన, బిఎస్‌పి నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బిటి కళాశాల ప్రయివేటుదా? ప్రభుత్వానిదా? అనే సందేహాలు ఉన్నాయంటూ జనసేన నాయకులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామ్‌దాస్ చౌదరి, బిఎస్‌పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ నిర్వీర్యమవుతోన్న బిసి కళాశాలను కాపాడాలని ఓల్డ్‌స్టూడెంట్ అసోసియేషన్, జనసేన పార్టీ అన్ని పార్టీలు కలిసి కాలేజీ క్షేమంగా ఉండాలని అనేక సంవత్సరాలు పోరాటం చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ హడావిడిగా కాలేజీని ప్రభుత్వ పరం చేసేస్తామని చెప్పడంతో ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ పార్టీలకు అతీతంగా అభినందనలు కూడా తెలిపిందన్నారు. ఆ తర్వాత బిటి కళాశాల ప్రభుత్వ పరం చేయడం కాకుండా యూనివర్సిటీ కూడా చేశారని తెలిపారు. తీరా నోటిఫికేషన్ చూస్తే ఎపిలో 1072 కాలేజీల లిస్ట్‌లో వేకెన్సీస్ కోసం, ట్రాన్స్‌ఫర్స్ కోసం బిటి కాలేజ్ పేరు లేకపోవడం గమనార్హమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్‌ని వివరణ కోరితే లెటర్ పంపామని, అప్లికేషన్ పెట్టామని కోడ్ రాలేదన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కాలేజీలో పోస్టులు నిర్వీర్యమైపోతున్నాయని తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న 78 టీచింగ్, 38 నాన్ టీచింగ్ స్టాఫ్‌ని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దీనికోసం ఎంతవరకైనా వెళ్తామని, అవసరమైతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్, జగదీష్, సురేంద్ర, గడ్డం లక్ష్మిపతి, బిఎస్‌పి నాయకులు రమణ, శ్రీనాథ్, బాలాజీ పాల్గొన్నారు.


తలపడుతున్న కడప,నెల్లూరు జట్లు

హోరాహోరీగా చిత్తూరు, అనంతపురం మ్యాచ్

ప్రజాశక్తి-కడప


77 పరుగులు చేసిన భవానీ ప్రసాద్

కెఒఆర్‌ఎం క్రికెట్ మైదానంలో మంగళవారం ప్రారంభమైన చిత్తూరు, అనంతపురం జట్ల మ్యాచ్ హోరాహోరీగా సాగుతోంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 54.4 ఓవర్లలో 191 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ చెట్టులోని పి.భవాని ప్రసాద్ 77 పరుగులు చేశాడు. అనంతపురం జట్టులోని టి.ప్రతాప్‌రెడ్డి 3, ఎం.కె.లోహిత్ సాయి కిషోర్ 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 32.0 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది. ఆ జట్టులోని పి.అర్జున్ టెండూల్కర్ 59, కెహెచ్. వీరారెడ్డి 50 పరుగులు చేశారు. చిత్తూరు జట్టులోని బ్రహ్మ సాయి తేజరెడ్డి 2, ముఖేష్ 2 వికెట్లు తీసుకున్నారు.

కడప జట్టు ఆలౌట్ : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడపలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ అండర్-19 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో కడప, నెల్లూరు జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 73.0 ఓవర్లలో 222 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ చెట్టులోని డి.రణధీర్ రెడ్డి 65, ఎన్. గురు చరణ్ 41 పరుగులు చేశారు. నెల్లూరు జట్టులోని డి.చిన్నబాబు అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించాడు. 19 ఓవర్ల లో రెండు మేడిన్ వేసి 48 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. మరో బౌలర్ పి.సుతేజ్ రెడ్డి 4 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 15.0 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 56 పరుగులు చేసింది. ఆ జట్టులోని సయ్యద్ షాహుల్ హమీద్ 31 (నాట్ అవుట్) పరుగులు చేశాడు. కడప జట్టులోని విశ్వనాథ్ ఒక వికెట్ తీసుకున్నాడు.

ముగిసిన యాడ్ సెట్ ప్రవేశాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ప్రవేశాలకు సోమ, మంగళవారం నిర్వహించిన కౌన్సెలింగ్ ప్రక్రియకు విద్యార్థుల నుంచి స్పందన లభించింది. విసి ఆచార్య బి.అంజనేయ ప్రసాద్, కన్వీనర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఆచార్య సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఆర్ట్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎడి సెట్)-2023కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రవేశాలు కల్పించారు. క్యాంపస్‌లో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా కౌన్సెలింగ్ నిర్వహించారు. సోమ, మంగళ వారం రెండు రోజులు కౌన్సెలింగ్ కు హాజరైన విద్యార్థులు ప్రవేశాలు పొందారు. బిఎఫ్‌ఎలో పెయింటింగ్, ఫొటోగ్రఫీ, ఇంటీరియర్ డిజైన్, యానిమేషన్, అప్లైడ్ ఆర్ట్, శిల్పం కోర్సుల్లో ప్రవేశాలు కల్పించారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - కడప

కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ లలో 30 రోజులపాటు, సెల్‌ఫోన్ రిపేర్, సర్వీసింగ్ కోర్సులలో 30 రోజులపాటు, సిసిటీవీ కెమెరా ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్‌లో 13 రోజులపాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18-45 సంవత్సరాలలోపు వయసు కలిగిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత ఉచిత శిక్షణ పొందేందుకు అర్హులని తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9440905478, 9985606866లలో సంప్రదించవచ్చునని తెలిపారు.



పంచాయతీ సిబ్బందితో మాట్లాడుతున్న డిఎల్‌పిఒ పార్వతి

సమన్వయంతో విధులు నిర్వహించాలి : డిఎల్‌పిఒ

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

గ్రామ పంచాయతీ సిబ్బంది సమన్వయంతో విధులు సక్రమంగా నిర్వహించాలని డిఎల్‌పిఒ బి.పార్వతి అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని గత మార్చి నెలాఖరు వరకు రూ.80 లక్షలు పన్నులు వసూలు కాగా, రూ. 52 లక్షల వరకు వసూలు చేయాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి రూ.13 లక్షలు పన్నులు చెల్లించాల్సి ఉందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి నాగార్జునరావు, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, సర్పంచ్ శివయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, సీనియర్ అసిస్టెంట్ సుధీర్‌కుమార్ రాజు, జూనియర్ అసిస్టెంట్ గౌరీ పాల్గొన్నారు.



షరీఫ్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు షరీఫ్‌కు సన్మానం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలం పరిధిలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌కు శాసనమండలి మాజీ ఛైర్మన్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.షరీఫ్ సందర్శించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తి కొండ త్యాగరాజు, పెద్దమండ్యం మాజీ మండల కన్వీనర్ సిద్దవరం ప్రసాద్, ప్రభాకర్, రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శి గంగాదేవి, లతీఫ్, మాజీ ఎంపిటిసి చాంద్‌బాషా, గట్టు చంద్రన్న, మస్తాన్ రెడ్డి, వై.రామంజులు నాయుడు, మదార్ సాబ్, సీతాపతి రెడ్డి, మోహన్‌రెడ్డి, అంజి, మోహన, సైసా వలిలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంస్.ఎం.ఫర్వీన్‌తాజ్ మాట్లాడుతూ శాసనమండలి ఛైర్మన్‌గా షరీఫ్ తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించి రాజ్యాంగ గౌరవాన్ని నిలబెట్టారన్నారని అన్నారు. పార్టీకి ఆయన అనుభవం ఎంతో దోహదపడుతోందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏరియా కో-ఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి

వంద శాతం రుణాలు చెల్లించాలి

ప్రజాశక్తి-వీరబల్లి

రుణాలు చెల్లింపులు వంద శాతం ఉండాలని ఏరియా కో-ఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో నిర్వహించిన గ్రామ స్థాయి సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రకాల రుణాలపై ప్రతినెల చెల్లింపులు నూరు శాతం ఉండేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. జెండర్ డిపియం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతినెల జరిగే గ్రామ సమాఖ్యల సమావేశాలకు ఆరోగ్య కార్యకర్తలు, మహిళా పోలీసులు హాజరై మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరారు. ఎపియం ఖాదర్‌వలి మాట్లాడుతూ సిబ్బంది తమ పరిధిలోని సంఘాలన్నీ ఏ గ్రేడ్ ఉండేలా, రుణాల ద్వారా జీవనోపాధి కల్పనకు అవగాహన కల్పించాలని సూచించారు. గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన సిసిలు శంకర్‌నాయక్, బాలగుర్రయ్యలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిసిలు క్రిష్ణయ్య, శుభద్రమ్మ, వెంకటలక్ష్మి, కుల్లాయప్ప, నాగేంద్ర, విఐఎలు పాల్గొన్నారు.

మండల రీసోర్స్ కో-ఆర్డినేటర్‌గా రమేష్

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

స్వచ్ఛభారత్ మిషన్ ఫేస్-2 మండల రీసోర్స్ కో-ఆర్డినేటర్‌గా రమేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సాక్షర భారత్‌లో మండల కో-ఆర్డినేటర్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని 2018లో అప్పటి ప్రభుత్వం తొలగించడంతో ఉపాధిని కోల్పోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు వీరికి స్వచ్ఛభారత్ మిషన్-2 లో తిరిగి భాగ స్వాములను చేస్తూ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో మండల రిసోర్స్ పర్సన్స్‌గా ప్రభుత్వం నియమించింది. ఆ మేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ సగిలి షాన్‌మోహన్ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లె మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్‌గా రమేష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రైతులకు విత్తనశుద్ధి మందులు పంపిణీ

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ కొత్తపల్లిలో మంగళవారం ఊటుకూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త సాయి మహేశ్వరి సేద్య విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా కెవికె ఊటుకూరు ద్వారా 20 మంది ఎల్‌ఆర్‌జి 105 రకం కందులను, విత్తనశుద్ధి మందును రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయ ఉత్తమ మహిళా రైతు సూరం శ్రీదేవి మాట్లాడుతూ ప్రకృతి వ్యవ సాయం చేసే రైతులకు ప్రభుత్వం సాయం చేస్తుందని అన్నారు. క్రార్యక్రమములో కెవికె సిబ్బందిసూరం వెంకటరామిరెడ్డి, మధు కర్, రైతులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ విప్ రాక

పుల్లంపేట : మండల పరిధిలోని అప్ప య్యారాజుపేట గ్రామంలో బుధవారం జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎంపిపి, సీనియర్ నాయకులు కొల్లంగంగిరెడ్డి హాజరవుతున్నట్లు మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్ ఒక ప్రకటనలో తెలిపారు

కుటుంబ నియంత్రణను పాటిద్దాం : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

కుటుంబ నియంత్రణ పాటించి దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండయ్య అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రి నుంచి నేతాజీసర్కిల్ వరకు భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈనెల 24వ తేదీ వరకు మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. భారత స్వాతంత్ర అమృత్ మహోత్సవం సందర్భంగా కుటుంబం సంతోషం, వారి శ్రేయస్సు కొరకు కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని ఆయన ప్రతిజ్ఞ చేశారు. మాసో త్సవాలలో భాగంగా ప్రజలకు అవగాహన, సమావేశాలు, చర్చలు, చైతన్యం కోసం ఈ మాతోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జడ్‌పి పాఠశాల, డైట్ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. వైద్యర ంగంలో ప్రతిభకనబరచిన వైద్యసి బ్బందికి ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఉప వైద్యాధికారి దేవాశిరోమణి, ఎన్‌సిడి ప్రోగ్రాం డాక్టర్ శేషగిరిబాబు, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ మధుసూదన్ రెడ్డి, డిఎస్‌ఒ డాక్టర్ రియాజ్ బేగ్, డిఎస్ఎంఒ డాక్టర్ విష్ణు, డిఎంఒ వేణుగోపాల్, ఎస్‌ఒ ఓబుల్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు, మొహమ్మద్ రఫీ, ఉష, రాజగోపాల్, సిహెచ్‌ఒ రామకృష్ణ యాదవ్, నారాయణ, ఎఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** కుటుంబ నియంత్రణ పద్ధతులను ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ దీక్షితరాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అధిక జనాభాను నియంత్రించడంలో దంపతులు కొన్ని కుటుంబ నియం త్రణ పద్ధతులను పాటించాలని అన్నారు. ఆడవారికి 21 ఏళ్లు, మగ వారికి 25 సంవత్సరాలు తప్పనిసరిగా నిండిన తరువాతనే వివాహాలు చేసుకోవాలన్నారు. ఐయుడి, మాలాయన్ లాంటి ఓరల్ పిల్స్ నోటిమాత్రలు, నిరోద్‌లు వాడటం వంటి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలన్నారు. దంపతులు పిల్లలనుకనుటలో ఒకరు ముద్దు, ఇద్దరు వద్దు అనే నినాదానికి కట్టుబడి ఉండాలన్నారు. శాశ్వతత్వ కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించే స్త్రీలు టూబెక్టమీ, పురుషులు వేసక్టమీ చేయించు కోవాలని తెలిపారు.కార్యక్రమంలో నిమ్మనపల్లి పిహెచ్‌సి సిబ్బంది కరుణ, ప్రసన్న, ఎంఎల్‌హెచ్‌పిలు, సూపర్వైజర్లు దేవకుమారి, ఎఎన్‌ఎంలు రెడ్డెమ్మ, గాయత్రి, లీలారాణి, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **కలకడ:** దేశాభివృద్ధికి కుటుంబ నియంత్రణను పాటిద్దామని కలకడ ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు మల్లికార్జున, జవహర్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్ ఎన్ సుబ్బరత్న, వెంకటేశు, హెల్త్ ఎడ్యుకేటర్ రాజమ్మ, సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, రామకృష్ణమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ హాజరబి, ముజీబ్, ఎఎన్ఎం వాణి, ఆశ కార్యకర్త గురుశాంతి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొబన్నారు. **కంభంవారిపల్లి :** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని కంభంవారిపల్లి మండలంలోని జిల్లెల మంద గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ రేష్మ ఆధ్వర్యంలో సిబ్బంది జిల్లెల మంద గర్నిమిట్ట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో జిల్లెల మంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆరోగ్య విస్తరణ అధికారి భాగ్యలక్ష్మి, పబ్లిక్ హెల్త్ నర్స్ రమాదేవి, విస్తరణ అధికారులు కృష్ణయ్య, కృష్ణమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తం, రుక్మిణి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** అధిక జనాభా దేశ ఆర్థిక వ్యవస్థకు అవరోధం అని మండలంలోని చింతపర్తి పిహెచ్‌సి వైద్యాధికారిణి మానస అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపర్తి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఏటా జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవిద్య, సిహెచ్‌ఒ ఇంద్రాణి, సూపర్‌వైజర్ సుధాకర్, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు. **పీలేరు :** పరిమిత సంతానం దేశ ప్రగతికి మూలమని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.అధిక జనాభా కారణంగా కూడు, గుడ్డ, నీడ కొరత ఏర్పడి ఉన్నత స్థితి నుండి లేని స్థితికి మానవ జీవనం నెట్టబడుతూందని చెప్పారు.డాక్టర్ సతీష్, సిహెచ్‌ఒ జయలక్ష్మి, హెల్త్‌ఎడ్యుకేటర్ కొండయ్య, విద్యాసాగర్, పర్యవేక్షకులు, కుసుమ, చిన్నప్ప, మోహన్, ఎఎన్‌ఎంలు, సిహెచ్‌ఒలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



రాయచోటి : జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్‌ఒ డాక్టర్ కొండయ్య

టిడిపి అధికారంలోకి రావడం ఖాయం :'బత్యాల'

ప్రజాశక్తి-సుండుపల్లి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు పేర్కొన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండు వేల కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా టిడిపి శ్రేణులు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించి సంబ రాలు చేసుకున్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం నుంచి మూడు రోడ్ల వరకు ర్యాలీగా నిరసించారు అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. నియోజ కవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రా యుడు పాల్గొని మాట్లాడారు. యువగళం పాదయాత్రకు రోజు రోజుకు ప్రజా మద్దతు పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డప్ప, నాగసుబ్బయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు కో-ఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు పట్టణంలో జ్యోతిచౌక్ వద్ద యువ గళం పాదయాత్రకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించి కేక్‌కట్ చేసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నారాయణ స్వామి రెడ్డి, పట్టణ కన్వీనర్ బంగారు వెంకట రమణ, కనకంటి ప్రసాద్, సుకుమార్, ఎం.డి. మస్తాన్, గంజి మోహన, శిల్ప అంజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.**పెద్దమండ్యం :** మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో పాదయాత్రకు సంఘీభావంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వించి కేక్ కట్ చేసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జిట్టా వెంకటరమణ తో పాటు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు** : నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర రెండు వేల కి.మీ పూర్తి చేసుకుంటున్న సందర్భంగా యువ గళం పాదయాత్రకు సంఘీభావంగా కోడూరు ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనా థనాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి బలిజవీధి, కొత్త బజార్,మెయిన్ రోడ్, చిట్వేల్ రోడ్డు వరకు భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మాచినేని విశ్వేశ్వర్ నాయుడు, నీలకంఠయ్య, కొమ్మశివ, గుడిపాటి చెన్నారాయు డు, చలపతి, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ కమతం నాగరాజు, మాజీ ఎంపిపి వెంకటే శ్వరరాజు, జి.సుబ్బరాయుడు, కస్తూరి శ్రీధర్, శివయ్య, జయచంద్ర, అనితదీప్తి, హేమ రాజ్, నవీన్, జయప్రకాష్, కొండా వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిని మరోమారు ఆదరించండి :'చింతల'



కలకడ : గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-కలకడ

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోమారు వైసిపిని ఆదరించాలని మండలంలోని ముడియంవారిపల్లి, నవాబుపేట పంచాయతీలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ముడియంవారిపల్లి పంచాయతీ నవాబుపేట పంచాయతీలో ముడియంవారిపల్లి హరిజనవాడ, ఎస్‌టి కాలనీ, గొల్లపల్లి, చావిడికాడపల్లి, మాదిగపల్లి, నవాబ్ పేటమాలపల్లి, మండెం వారిపల్లి, మాలపల్లిలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులను ఆదేశించి అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవిరవికుమార్, మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, జడ్‌పిటిసి హారిక, మండల సచివాలయ కన్వీనర్ మోహన్ రాజా, శంకర్‌నాయుడు, నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** మండలంలోని కొండయ్యగారిపల్లి పంచాయతీలోని కొండయ్యగారిపల్లెలో సర్పంచ్ వరలక్ష్మి శశిధరరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా పాల్గొన్నారు. ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి, మండల వైసిపి ఇన్‌ఛార్జి ఆర్‌ఐ.రమణారెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామ మోహన్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్‌రఫీలతో సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు.కార్యక్రమంలో సర్పంచులు సుబ్రమణ్యం, చంద్రాయుడు, వైసిపి నాయకులు నరేంద్ర రెడ్డి, శశిధర్ రెడ్డి, సివి.రమణారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, నవీన్, హేమంత్, బ్యాంకు మనోహర, తహశీల్దార్ సి.ఆర్ మంజుల, ఎంపిడిఒ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శి మంజునాథ్, లోకేశ్వరి, ఎస్ఐ రామకృష్ణ, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **పీలేరు :** మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీనాథరెడ్డి కుమారుడు జివి.రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని నాగిరెడ్డికాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎండి షఫీ, జిల్లా సంస్కృతిక పర్యావరణ బోర్డు సభ్యులు షేక్ షాకీర్‌బాషా, వైసిపి రాయలసీమ రీజన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి హుమయూన్, కంభంవారిపల్లి మండల వైసిపి కన్వీనర్ ముప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి ఆనంద, ఉదయ్, కృష్ణారెడ్డి, దామోదర్ రెడ్డి, 3వ సచివాలయ కన్వీనర్ కళావతి, హబీబ్,కార్యకర్తలు పాల్గొన్నారు. **కురబలకోట :** అంగళ్లు గ్రామసర్పంచ్ పోరెడ్డి విశ్వారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి బైసాని జ్యోతి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి, బి.దస్తగిరి, పోరెడ్డి విశ్వనాథరెడ్డి, డిఆర్.ఉమాపతిరెడ్డి, తహశీల్దార్ ఎం.భీమేశ్వరరావు, ఎంపిడిఒ దిలీప్‌కుమార్, భూదేవి, ఫిరోజ్‌ఖాన్, ముత్ర దాము, ఆర్‌కె. కృష్ణారెడ్డి, సెక్రటరీ ఎంటిసి ప్రసాద్ సతీష్‌కుమార్‌రెడ్డి, కె.గిరినాథరెడ్డి, అంజాద్ ఖాన్, వసం తరెడ్డి. ఎం.ఆనందరెడ్డి, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రామాపురం

మండలంలో గోపగుడిపల్లె చిట్లూరు గ్రామ సచివాల యాలలో సర్పంచులు సరోజమ్మ, రామానుజులు ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. గోపగుడి పల్లెలో 274, చిట్లూరులో 115 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుస్మిత, తహ శీల్దార్ అం విందర్ కిషోర్, ఎంపిడిఒ హైదర్‌వలి, ఇఒపిఆర్‌డి ఉషారాణి, ఎపిఎం దేవసేన, ఎపిఒ సురేంద్రనాథరెడ్డి, జెఇ చంద్రఓబుల్ రెడ్డి, ఎఒ శివశంకర్, మండల ఉపాధ్యక్షులు బాబు, ఉపసర్పంచ్ లు మామిళ్ళ శివయ్య, మురళీ మోహన్‌రెడ్డి, ఆర్ఐ రవికుమార్, విఆర్‌ఒలు, సచివాలయ సిబ్బంది పాల్గొ న్నారు. **గాలివీడు :** పట్టణంలో ఇంటి పట్టాల రెండో విడత జగనన్న కాలనీ కొరకు 150 మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి రెవెన్యూ అధికారులు స్థలాన్ని చూపిస్తే సొంత ఖర్చులతో అయినా ఖర్చుపెట్టి అభివృద్ధి చేస్తామని మండల వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. కార్య క్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి, శేఖర్‌నాయక్ పరిపాలన అధికారి జాబిర్‌అహ్మద్, డిటి ధర్మారెడ్డి, సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవి, ఎంపిటిసి మోడెం సరస్వతి, వైసిపి జెసిఎస్ మండల ఇన్‌ఛార్జి ఎస్‌కె.ఖాదర్‌మొదీన్, విఆర్‌ఒలు రవీంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్, సచివాలయ కార్యదర్శి, విఆర్‌ఒలు, వార్డు మెంబర్లు గాలివీటి వెంకట రమణ, అరవీటి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు. **వీరబల్లి :** మండలంలోని పెద్దివీడు, ఓదివీడు గ్రామంలోని మొదటి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటిగుంట్ల నాగిరెడ్డి, పోరుమామిళ్ల శంకరమ్మ, ఎంపిటిసి చమ్మర్తి శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, తహశీల్దార్ తులసమ్మ, ఎంపిడిఒ మల్లీ శ్వరి, సెక్రటరీ చంద్రుడు, పెద్దయ్య, సచివాలయ సిబ్బంది, సర్పంచ్ స్వామి, సింగల్ విండో ప్రెసి డెంట్ అమరనాథరెడ్డి, అన్వర్‌బాషా, సుబ్బ రామరాజు, గ్రామ వాలంటీర్లు, కన్వీనర్లు పాల్గొ న్నారు. **వాల్మీకిపురం :** జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ నూరుశాతం మేలు జరుగుతుందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, సర్పంచ్ గంగులమ్మ, ఉపసర్పంచ్ బిడ్డల కేశవారెడ్డి అన్నారు. కార్య క్రమంలో ఎం పిడిఒ షబ్బీర్ అహ్మద్, ఇఒ ఉదయ్ కుమార్, వైస్ ఎంపిపిలు వెంకటరమణ, కిరణ్ కుమార్, నాయ కులు మహబూబ్ బాషా, శ్రీనివాసులు, రాయు డు, రఘు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** స్థానిక బాబు కాలనీ కోళ్లబైలు సచివాలయం-2లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నాయకులు బండి మనోహర ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి రెడ్డెమ్మ, సర్పంచ్ శశికళ, వైస్ ఎంపిపి తాజ్, కౌన్సిలర్లు, రమణ, ఎస్.వి. రమణ, రామ్మోహన్, రెడ్డిశేఖర్ పాల్గొన్నారు. **నందలూరు :** అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని సర్పంచ్ గీతాలశిరీష, నరసింహారెడ్డి అన్నారు. ఈ సంద ర్భంగా నల్లతిమ్మయపల్లి గ్రామ సచి వాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గీతాల నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి భ్రమరాంబ దేవి, నోడల్ అధికారి సునీత, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని వత్తలూరులో నిర్వహించిన జగనన్నసురక్ష కార్య క్రమంలో ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరసిం హకుమార్, ఎంపి డిఒ రఘురాం, ఇఒపిఆర్‌డి ప్రకాశం, కుమార్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు, అధికారులు పాల్గొన్నారు. **తంబ ళ్లపల్లి :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని వాలంటీర్ల వ్యవస్థ ముఖ్య పాత్ర పోషించాలని ఆర్‌టిఒ మురళి కోరారు. కన్నమడుగులో జగ నన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్య క్రమం లో ఎం పిటిసి సభ్యులు మహేష్ , మండల అభి వృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, మల్లయ్య కొండ చైర్మన్ మల్‌రెడ్డి, శీన్‌రెడ్డి, సర్పంచులు సామలమ్మ, జ్యోతి, స్పెషల్ ఆఫీసర్ సందప్ప, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ సురేం ద్రనాథ్, వాటర్‌షెడ్ చైర్మన్ లక్ష్మీరెడ్డి, రామ్‌శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రతి ఎకరాకూ సాగు సాయం అందించాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

తెలంగాణ ప్రభుత్వం తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేలు సాగు సాయం అందించాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజగోపాల్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ ఉదయశంకర్‌రాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్క రైతుకురూ.2.45 లక్షలు అప్పుల భారం మోస్తున్న రైతులకు పభుత్వం ఎలాంటి సాయం అందించలేదని అన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక సబ్సిడీ విత్తనాలు లేక ఎరువులు మందులు ధరలు ఆకాశం అంటుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రైతు పండించిన పంటను మార్కెట్లో కొనుగోలు చేయాలని వారు కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పడం చాలా బాధాకరమన్నారు. డాక్టర్ స్వామినాథ కమిషనర్ సిఫారసులు కూడా లెక్కచే యకుండా తను నిర్ణయాలను ప్రకారం ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎక్కినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. రైతుల పైన ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే నష్టపోయిన పంటలన్నింటిని కూడా ఇన్సూరెన్స్ సబ్సిడీ విత్తనాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు గంగయ్య, నాగయ్య పాల్గొన్నారు.

చిన్నారులకు నోట్ పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని మండల వనరుల కేంద్రం ఆవరణంలోని భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావంత విద్యా ర్థులకు నోట్ పుస్తకాలను మంళవారం ఎంఇఒ రెడ్డిశేఖర్, భువనే శ్వరచారి, పంపిణీ చేసి నట్లు ఉపాధ్యాయు డు పోలయ్య తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సాధారణ విద్యార్థులతో సమా నంగా విభిన్న ప్రతిభావంత విద్యార్థులకు యూనిఫామ్, విద్యాసామగ్రి కిట్లను అందిస్తోందన్నారు. విద్యార్థులకు ఇక్కడ విద్యతోపాటు ఆటలు, పాటలు నేర్పించి వారిలో చైతన్యం నింపుతామన్నారు. **పెద్దమండ్యం :** పెద్దమండ్యం మండలంలోని కలిచర్ల తెలుగు, ఉర్దూ పాఠశాలలోని 700 మంది విద్యార్థులకు బెలాల ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కలిచర్ల పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి పద్మనాభయ్య హైదరాబాదులో స్థిరపడ్డారు. పాఠశాలలోని పేద విద్యార్థులకు ఏదైనా సాయం చేయాలన్న ఉద్దేశంతో ప్రతి సంవత్సరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బెలాల సమస్త ప్రతినిధులు ముక్తాబేళాల వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలో కేంద్రం లోని రాయచోటి-సుండుపల్లి ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన వైసిపి కార్యాలయాన్ని మంగళ వారం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వైసిపి నాయకులు రహమాన్‌ఖాన్ దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి రాజమ్మ, జడ్‌పిటిసి, రాయవరం సర్పంచ్ మహమ్మద్ షరీఫ్, జి.రెడ్డివారిపల్లె సర్పంచ్ శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా జాతీయ రహదారులు

ప్రజాశక్తి-కలికిరి

తిరుపతి-మదనపల్లి జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. ముఖ్యంగా కలికిరి మేజర్ పంచాయతీ పరిధిలో మార్కెట్ యార్డ్ నుంచి జెఎన్‌టియు కళాశాల వరకు అప్పుడప్పుడు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రోడ్డుపై వాహనాలు రద్దీ విపరీతంగా పెరగడంతో, దానికి తోడు జాతీయ రహదారికి సంబంధించిన భూములను రోడ్డుకు ఇరువైపులా కొంతమంది స్థానికులు వ్యాపారం నిమిత్తం ఆక్రమణలు చేసుకోవడం వల్ల కూడా ప్రమాదాలకు నిలయంగా మారుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమిత స్థలాలను ఖాళీ చేయించి వాహనదారులకు, పాదచార్యులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వీస్ రోడ్డు నిర్మించి ప్రమాదాలు జరగకుండా అరికట్టాలని కోరుతున్నారు.

పాడి రైతులు ఆర్థికాభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-కలికిరి

పాడి రైతుల ఆర్థికాభివృద్ధి చెందాలని శ్రీజ పాల డెయిరీ ఏరియా కో-ఆర్డినేటర్ శివకుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక మరికుంటపల్లి గ్రామంలో శ్రీజ డైరీ పదవ వార్షికోత్సవాన్ని పాడి రైతుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ధ్యేయంతోపాల ఉత్పత్తిదారుల సంస్థను ఏర్పాటు చేసి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. శ్రీజ ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన మహిళా యాజమాన్య పాల ఉత్పత్తిదారుల సంస్థగా మారిందని, వార్షికోత్సవాన్ని రైతుల సమక్షంలో జరుపుకోవడం గర్వంగా ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీజ డాక్టర్ శ్రీహర్ష, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

'మిట్స్' విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక

ప్రజాశక్తి-కురబలకోట

స్థానిక మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం లో బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతున్న ఏడుగురు విద్యార్థులు తమిళనాడులోని సేలం లో ఉన్న శక్తి ఆటోమేటివ్ ఇండస్ట్రీలో నెల రోజుల పాటు ఇంటెర్న్‌షిప్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. వీరికి 8000 వేలు స్టేఫండ్‌ను విద్యార్థులకు అందిస్తారని చెప్పారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ లక్ష్మణరావు అభినందనలు తెలియజేసారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి-నందలూరు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ స్థానిక బ్రాంచ్ సెక్రెటరీ కొని శెట్టి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. యూనియన్ పిలుపుమేరకు మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జావేద్, శ్రీనివాసులు, నాగరాజు, పికె.యాదవ్, మధుసూధన్, బి.నరసింహులు, శ్రీ హర్ష రాజ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈ నెల రేషన్ బియ్యం పోయినట్లేనా..!

సంబంధం లేదంటున్న డీలర్

ప్రజాశక్తి -రామసముద్రం

మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో దాదాపు 110 రేషన్ కార్డులు ఉండగా రేషన్ బియ్యం పొందేందుకు మంగళవారమే ఆఖరి రోజని రేషన్ డీలర్ చెప్పడంతో ఒక్కసారిగా గ్రామ ప్రజలు రేషన్ అందించే చోటకు చేరుకున్నారు. తీరా సర్వర్ పనిచేయలేదని, విఆర్‌ఎ లాగిన్ చేస్తే కానీ రేషన్ బియ్యం పంపిణీ చేయలేమని రేషన్ డీలర్ చెప్పడంతో రాత్రి సమయంలో వృద్ధ మహిళలు, చిన్నపిల్లల తల్లులు పడిగాపులు కాస్తూనే ఉన్నారు. ప్రతి నెల ఒకటి రెండవ తేదీలలో పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం 10వ తేదీ వరకు పంపిణీ చేయకపోగా విఆర్‌ఎ రావాలి, బియోమెట్రిక్ వేస్తే కానీ నేను ఏమి చేయలేనని రేషన్ డీలర్ చేతులెత్తేశారు. అక్కడకు చేరుకున్న వృద్ధ మహిళలు రేషన్ పంపిణీ దారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం రామసముద్రం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.



బియ్యం కోసం నిరీక్షిస్తున్న ప్రజలు